## కీసర తహసీల్దార్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ సస్పెండ్ : కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 18, ప్రభాతవార్త** కీసర తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ.రమేశ్‌ను సస్పెండ్ అయ్యారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే కీసర మండల తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రమేశ్ కల్యాణలక్ష్మి పథకం మంజూరు కోసం డబ్బులు అడిగినట్లు ఆర్డీఓ విచారణలో నిర్ధారణ అయినట్లు తెలిపారు. అయితే కీసర తహసీల్దార్ ఆఫీస్‌లో కల్యాణ లక్ష్మి పథకంలో డబ్బులు అడిగిన విషయంపై సిఎం రేవంత్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో లేవనెత్తిన అంశంపై మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కీసర ఆర్డీఓతో విచారణ చేయించారు. అందులో భాగంగ మండల తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉన్న ఏ రమేశ్ డబ్బులు డిమాండ్ చేయటం జరిగిందని విచారణలో నిర్ధారణ అయినందున జూనియర్ అసిస్టెంట్ ఏ.రమేశ్‌ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయటం జరిగిందన్నారు. ఏ.రమేశ్ గతంలో కామారెడ్డిలో విఆర్ఎగా పనిచేశారు. వీఆర్ఏ నుంచి జూనియర్ అసిస్టెంట్‌గా కన్వర్ట్ చేసి కీసర కార్యాలయంలో పోస్టింగ్ ఇవ్వటం జరిగింది.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## బీరప్ప జాతర ఉత్సవాల్లో పాల్గొన్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

**మర్పల్లి మార్చి 18 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని కొంశట్టిపల్లి గ్రామంలోనిర్వహిస్తున్న బీరప్ప జాతర ఉత్సవాలలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు సోమవారం నాడు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మీరప్ప జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. బీరప్ప పూజల్లో పాల్గొని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయుష్ ఆరోగ్యాలతో జీవించాలని ఆయన కోరారు.దైవచింతన ఎంతో మంచిదని అన్నారు,గ్రామాలల్లో జాతర ఉత్సవాలు నిర్వహించడంతో బంధుత్వాలు,స్నేహ బంధాలుఏర్పడతాయని గ్రామస్తులందరు సంతోషంగా ఉత్సవాలు జరుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట పలువురు మండల,గ్రామ నా యకులుపలువురు పెద్దలు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అధికారులు

## కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 18, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టర్ గౌతమ్ ప్రారంభించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మల్కాజ్‌గిరి-07పార్లమెంట్ నియోజకవర్గం మీడియా సెంటర్‌ను ఆయన లాంఛనంగ ప్రారంభించారు. ఎన్నికల సందర్భంగ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంకు సంబంధించిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) మీడియా సెంటర్‌ను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేశారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి పనితీరును,సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికపుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని ఆయన సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సోషల్ మీడియాలో వచ్చె పోస్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల పారదర్శకంగ నిష్పక్షపాతంగ నిర్వహించటానికి మీడియా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫౌరసంబంధాల అధికారి అరుంధతి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవన ఇన్‌ఫర్మేషన్ ఇంజనీర్ నాగాంజలి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికలపై సమావేశం

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో, బ్యాంకర్లతో వేరువేరుగా సమావేశాలను కలెక్టర్ నిర్వహించి అవగాహన కల్పించారు. భారత ఎన్నికల మార్గదర్శకాలను, ఎన్నికల నియమావళి, నిబంధనలను వారికి కలెక్టర్ గౌతమ్ వివరించారు. ఈ నెల 16నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని, ఏప్రిల్ 18న నోటిఫికేషన్ వస్తుందని, కలెక్టరేట్‌లో ఏప్రిల్ 18నుంచి 25వ తేదీ వరకు మల్కాజ్‌గిరి ఎంపికి సంబంధించి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. 26న పరిశీలన, 29వరకు నామినేషన్ల ఉపసంహరణ, మే 13న ఎన్నిక (పోలింగ్),జూన్ 4న కౌంటింగ్ ఉంటుందని వివరించారు. ఎన్నికల నిబంధనలను ఫిర్యాదులు,పలు విషయాలపై కలెక్టర్ వారికి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఎన్నికల విభాగం సూపరిండెంట్ రాజేశ్వర్‌రెడ్డి, సిబ్బంది, కాంగ్రెస్ నుంచి వై.శంకర్‌గౌడ్, బిక్షపతి, బిజెపి నుంచి కె.యాదగిరి, టిడిపి నుంచి అశోక్‌కుమార్‌గౌడ్, అంతగాళ్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత ఎన్నికలకు సంబంధించి బ్యాంకర్లతో కలెక్టర్ గౌతమ్ సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టరేట్‌లో వ్యయ మానిటరింగ్ సమావేశాన్ని బ్యాంకర్లతో నిర్వహించారు. బ్యాంకు ఖాతాదారులకు ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నగదు రవాణా సమయంలో అవసరమైన మేరకు క్యూఆర్‌కోడ్‌ను తప్పని సరిగా చూపించాలని కలెక్టర్ అన్నారు. నగదు లావాదేవీలు జరిగినపుడు తగిన ఆదారాలతో జరగాలని నిర్దేశించారు. రూ.50వేల కన్నా ఎక్కువగ తీసుకవెళుతుంటే అందుకు తగిన రుజువులు, దృవపత్రాలు జతచేయాలన్నారు. అనుమానస్పద లావాదేవీలు ఉంటే రోజువారీగ నివేధిక సంబంధిత ఎల్‌డిఎంకు అందజేయాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు, నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప బోనాలు

**షాబాద్, మార్చి 18, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో సోమవారం భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు, తొట్టెల ఊరేగింపును నిర్వహించారు. గ్రామస్థులంతా బీరప్ప ఆలయానికి తరలి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు బోన నైవేద్యం సమర్పించారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దూరి శకుంతల, మాజీ ఎంపీటీసీ మద్దూరి పాండు, పీఏసీఎస్ వైస్ ప్రెసిడెంట్ మద్దూరి మల్లేష్, గ్రామస్థులు మాణెయ్య, శేఖర్, సురేష్, సత్తయ్య, మహిపాల్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడలో బీరప్ప జాతరలో చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీంభరత్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ సురేందర్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడుపల్లి పెంటారెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, చిన్నయ్య,చెన్నయ్య, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### బీరప్ప పూజలో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడలో బీరప్ప దేవాలయ బోనాల వేడుకలో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మల్లయ్య పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు చేస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

# దేశంలోనే టాప్ మల్కాజ్‌గిరి

## 37లక్షలా 28వేలా 417మంది ఓటర్లు

## ఎన్నికల నిర్వాహణకు పకడ్బంధీగా ఏర్పాట్లు

## మేడ్చల్-మల్కాజ్‌గిరి ఎన్నికల అధికారి గౌతమ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 18, ప్రభాతవార్త**
దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గం మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గమని, ఈ ఎంపి పరిధిలో 37లక్షల28వేల 417 మంది ఓటర్లు ఉన్నట్లు, ఎన్నికలు పకడ్బంధీగ నిర్వహించటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్, మల్కాజ్‌గిరి (ఎంపి) ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌతమ్ తెలిపారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి జిల్లా విలేకరుల సమావేశంను కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7అసెంబ్లీ నియోజకవర్గాలు మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, కంటోన్మెంట్, ఎల్‌బి నగర్ ఉన్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగ, సజావుగా జరిగేలా పాత్రికేయులు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 16వ తేదీన వెలువడగా, ఏప్రిల్ 18న నోటిఫికేషన్ వస్తుందని, 18వ తేదీ నుంచి 25వరకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నామినేషన్లు స్వీకరించటం జరుగుతుందన్నారు. పనిదినములలో మాత్రమే ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3వరకు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఓటరుగా ఉన్న వారు ఎవరైనా పోటీ చేయవచ్చని అన్నారు. 26న నామినేషన్ల పరిశీలన, 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందన్నారు. మే 13వ తేదీన పోలింగ్ (ఎన్నిక) జరుగుతుందని, జూన్ 4న కౌంటింగ్ (ఓట్ల లెక్కింపు) జరుగుతుందని కలెక్టర్ వివరించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 8ఫిబ్రవరి 2024వరకు ఓటర్ల జాబితా ప్రకారం 37లక్షల28వేల417మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. వీరిలో 85సంవత్సరాలకు పైబడి వయస్సు ఉన్న వారు 15,117మంది ఉన్నారని, 26,119మంది దివ్యాంగులు ఉన్నట్లు, వీరికి ఓటు వినియోగించుకోవటానికి 12డిఫారం ద్వార హోంఓటింగ్ (ఇంటివద్దనే ఓటింగ్) వేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ముందుగానే అర్హులైన వారు ఓటరు జాబితాలో సరిచూసుకోవాలని లేని వారు ఏప్రిల్ 15వ తేదీలోపు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. మల్కాజ్‌గిరి ఎంపి పరిధిలో 3,199పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఏప్రిల్ 15వరకు ఓటరుగా నమోదు చేసుకోవటానికి అవకాశం ఉందని ఆయన అన్నారు.

ప్రతి రెండు కిలోమీటర్ల రేడియస్‌లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నట్లు, బఫర్, రిజర్వ్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎన్నికల కోడ్ ఈ నెల 16వ తేదీ నుంచే అమలులోకి వచ్చిందని అన్నారు. మతం,కులం,ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగ వ్యాఖ్యలు చేయటం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయటం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయటంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టమ్ 'సువిధ' యాప్ ద్వార అనుమతులు ఇస్తామని కలెక్టర్ వివరించారు. రాత్రి 10గంటల నుంచి ఉదయం 6వరకు లౌడ్‌స్పీకర్లు వినియోగించటానికి వీలు లేదన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలకు, మజీద్‌లకు, చర్చిలకు, ప్రార్థన స్థలాలకు, పోలింగ్ కేంద్రాలకు 100మీటర్ల పరిధిలో నిర్వహించరాదన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై వచ్చె ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎంసిసి,సర్వేలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్ బృందాలను, ఎంసిసి కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావపై ఫిర్యాదులను ప్రజలు 1950టోల్ ఫ్రీనెంబరు ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో 24గంటల పాటు ఫిర్యాదులు స్వీకరించేందుకు కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేశామని, సి-విజల్ యాప్‌లో లైవ్ వీడియో అప్‌లోడ్ చేసిన 100నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకుని ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్‌రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24గంటల వ్యవధిలో, బస్‌స్టాండ్‌లో,రైల్వే స్టేషన్‌లో, పెట్రోల్‌బంకు, పబ్లిక్ స్థలాల్లో 48గంటల వ్యవధిలో అనుమతి లేని ప్రైవేట్ స్థలాల్లో 72గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే ప్రజాప్రతినిధ్యం చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. వీటిని పరిగణలోకి తీసుకుని సజావుగా ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ గౌతమ్ కోరారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ ఓ.అరుంధతి, వివిధ పత్రికల పాత్రికేయులు, ఎన్నికల విభాగం సూపరిండెంట్ రాజేశ్వర్‌రెడ్డి, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యకారులకు బిఆర్ఎస్ ద్రోహం

## గ్యారెంటీల అమలుకు ఆకర్శితులై కాంగ్రెస్‌లో చేరికలు : కౌన్సిలర్ మణికంఠ గౌడ్


మేడ్చల్‌లో కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్ మణికంఠ గౌడ్, నాయకులు

**మేడ్చల్, మార్చి 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజా పాలనలో ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారెంటీలను అమలు చేస్తున్నందుకు ఆకర్శితులైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ మణికంఠ గౌడ్‌తో పాటు మాజీ ఎంపిటిసి సభ్యుడు బాలమల్లేష్,నాయకులు రమేష్, లావణ్య రమేష్, సంతోష్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, దర్శన్ ముదిరాజ్, మోనార్క్ తదితర నాయకులు సుమారు 500 మంది హరివర్ధన్‌రెడ్డి, వజ్రేష్ యాదవ్, సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి నాయకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గత బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతికి తీవ్రంగా నష్టపోయి, దోపిడీకి గురైందని ఆరోపించారు. సారా వ్యాపారంలో అక్రమాలకు పాల్పడిని కవిత నేడు జైలు పాలయిందని అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు చేసిందేమి లేదని, ఇంజనీరింగ్ కళాశాలలు, యూనివర్శిటీ ఏర్పాటు చేసుకుని, పేదలకు మాత్రం కనీసం డీగ్రీ కళాశాల కూడ తీసుకొచ్చిన పాపాన పోలేదని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇండ్లు కట్టిచ్చి, భూములను పంపిణీ చేసిందని అన్నారు. నేడు రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతున్నదని, ఆరు గ్యారెంటీలు అమలు దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో పేదలకు ఎంతో మేలు చేకూరుతున్నదన్నారు. దీంతో ఇతర పార్టీల నాయకులు ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని, మేడ్చల్‌లో బిఆర్ఎస్ పూర్తిగా కాలైందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### మేడ్చల్ మున్సిపల్ అవినీతి మయం : మణికంఠ గౌడ్

కాంగ్రెస్‌లో చేరిన మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ మణికంఠ గౌడ్ ఈ సందర్బంగా మాట్లాడుతూ తన తండ్రి, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా కొనసాగిన ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక రాష్ట్ర సాధనకు ముందుండి కొట్లాడారని అన్నారు. కానీ నేడు బిఆర్ఎస్ పార్టీ కార్పొరేట్ పార్టీగా మారిందని, ఉద్యమ కారులకు ద్రోహం చేయడమే కాకుండా ప్రజలకు సేవ చేసే నాయకుల వద్ద డబ్బులు వసూలు చేసి సీట్లు కేటాయించిన ఘనత కేవలం ఆ పార్టీదేనన్నారు.

మేడ్చల్ మున్సిపాలిటీలో పెద్దల అండతో దోపిడి రాజ్యంగా మారిందని, చేయని పనులకు కూడ అక్రమ బిల్లులతో అనూహ్యంగా డబ్బులు డ్రా చేస్తున్నారని ఆరోపించాడు. అవినీతి మయంగా మారిన మేడ్చల్ మున్సిపాలిటిని పట్టించుకునే నాథుడే లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రజల సొమ్మును అప్పనంగా దోచేస్తున్నారని, రెండు పర్యాయాలు మానాన్న. అమ్మ మేడ్చల్‌కు ఎంతో సేవ చేశారని, వారి వారసుడిగా వారి చేసిన సేవలకు అనుగుణంగాప్రజా సేవకై వచ్చిన తనకు ఇలాంటి దుర్మార్గపు అవినీతి పాలన నచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానన్నాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చాప రాజు, ఎంపిటిసి కుమార్ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భూషణం, సత్యనారాయణ, మల్లేష్ గౌడ్, రామ స్వామి, రాఘవేందర్ గౌడ్, వెంకటేష్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

## రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలి

**కడ్తాల్,మార్చి 18 ప్రభాతవార్త :** సహకార బ్యాంకుల ద్వారా నాబార్డు అందించే దీర్ఘకాలిక రుణ పరిమితిని రూ. 1.50 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని ఆమనగల్లు పిఏసిఎస్ ఛైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ కోరారు. ఆమనగల్లు డిసిసిబి పరిధిలో ఎకరా భూమి రూ. 3 కోట్ల వరకు ధర పలుకుతున్న నేపథ్యంలో దీర్ఘకాలిక రుణ పరిమితిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని నాబార్డు కార్యాలయ సమావేశ భవనంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వివిధ రుణాల పరిమితి పెంచకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ బ్యాంకులను ఆశ్రయిస్తున్నారని, నాబార్డు ద్వారా అందించే రుణాలు, సబ్సిడీల చెల్లింపు అమలులో సహకార సంఘాల పాలక వర్గాలను భాగస్వాములను చేయాలని డిసిసిబి ద్వారా నాబార్డు అధికారులకు వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో నాబార్డు అధికారులు, డిసిసిబి పాలకవర్గం, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాబార్డు సిజిఎం చింతల సుశీల, ఆర్బీఐ సిజిఎం ప్రబోటి సమల్, నాబార్డు జిఎం పిటి ఉష, డిసిసిబి వైస్ ఛైర్మన్ వెంకటయ్య, డైరెక్టర్ గంప వెంకటేష్, సీఈఓ లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. సమావేశంలో రుణ పరిమితి పెంపు, సహకార రంగం బలోపేతం తదితర విషయాలపై చర్చించారు. సహకార బ్యాంకుల ద్వారా 6 నుంచి 8 ఎకరాలలోపు ఓవరాల్ రుణాలుగా అందిస్తున్న రుణ పరిమితి రూ 40లక్షల నుంచి రూ. కోటికి పెంచాలని, ఎద్యుకేషన్ లోను రూ. 25 లక్షల నుంచి రూ. 60 లక్షలకు పెంచాలని అధికారులను కోరినట్లు వెంకటేష్ తెలిపారు. సబ్సిడీ రుణాలను వచ్చేనెల నుంచి అందిస్తామని నాబార్డు అధికారులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. సహకార సంఘాల ద్వారా ఇచ్చే రుణాలపై పరిమితి విధించడం కారణంగా రైతులు ప్రైవేట్ బ్యాంకులను ఆశ్రయించి నష్టపోతున్నారని సమావేశంలో అధికా రుల దృష్టికి తీసుకుపోయినట్లు ఆయన వివరించారు. డిసిసిబి పాల కవర్గం చేసిన ప్రతిపాదనలను బోర్డు దృష్టికి తీసుకుపోతామని నాబార్డు అధికారులు తెలిపినట్లు వెంకటేష్ వివరించారు. సమావేశంలో డిసిసిబి డైరెక్టర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, మంజులరెడ్డి, రంగారెడ్డి,వంశీరెడ్డి, భూపాల రావు, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఔటర్ మీదుగా బస్సు సర్వీసులను పెంచండి

### బస్సుల కొరతతో నగర శివారులకు వెళ్ళాలంటే సమయం వృధా

### -సౌకర్యాలు పెంచితే ప్రయాణికులకు సమయం, ఆర్టీసీకి ఆదాయం

**ఆమనగల్లు, మార్చి18, ప్రభాతవార్త:** కల్వకుర్తి, ఆమనగల్లు పట్టణాల నుండి హైదరాబాద్ నగరానికి తుక్కుగూడ అవుటర్ రింగ్‌రోడ్డు మీదుగా బైపాస్ మార్గంలో బస్సు సర్వీసుల సంఖ్యను పెంచాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. బైపాస్ మీదుగా బస్సు సర్వీసుల సంఖ్యను పెంచితే నగర శివారు ప్రాంత ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని వారు పేర్కొంటున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి హైదరాబాద్ నగర శివారులకు నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. రోజు రోజుకు పెరిగిపోతున్న ప్రయాణికుల సంఖ్యకు తగిన విధంగా అవుటర్ మీదుగా బస్సు సర్వీసులు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు విలువైన సమయం కోల్పోవలసి వస్తుంది. నగరంలోని మన్నెగూడ, రాగన్నగూడ, తుర్కయాంజాల్, బైరామల్‌గూడ, బీఎన్‌రెడ్డి, హస్తినాపురం, రింగురోడ్డు, ఎల్‌బీనగర్, ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సమయం ఆదా అవుతుంది. ఉదయం,సాయంత్రం రెండు పూటల సమయంలో మాత్రమే అవుటర్ రింగ్ మీదుగా ప్రత్యేక బస్సు సర్వీసులు ఉండడంతో ఎప్పుడూ రద్దీగా ఉంటున్నాయి. బస్సు సర్వీసుల రాకపోకలు పరిమితంగా ఉండడంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం నగర శివారులైన ఈ ప్రాంతాలకు వెళ్ళాలంటే పహాడి షరీఫ్, చంద్రయణగుట్ట, సంతోష్‌నగర్ మీదుగా ప్రయాణించవలసి వస్తుంది.నగర శివారు ప్రాంతాలకు చేరుకోవాలంటే తప్పనిసరిగా రెండు మూడు బస్సులను ఎక్కవలసి ఉంటుంది. దీంతో గంటల సమయం ప్రయాణంలోనే గడిచిపోతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా హైదరాబాద్ నుండి ఉదయం మూడు ట్రిప్పులు అందుబాటులో ఉంటాయి. అలాగే కల్వకుర్తి నుండి ఉదయం రెండు, సాయంత్రం రెండు ట్రిప్పుల బస్సు సర్వీసులు ప్రయాణికులకు సేవలందిస్తున్నాయి. పెరిగిన ప్రయాణికుల సంఖ్యకు ఇది సరిపోవడంలేదు. గతంతో పోలిస్తే హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో జనజీవనం సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. మరీ కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు హైదరాబాద్ నగర శివారులోనే అధికంగా స్థిరపడిపోయారు. దీంతో వారి రాకపోకల సంఖ్య కూడా పెరిగిపోయింది. అలాగే బాలాపూర్ మీదుగా మంద మల్లమ్మ ఫంక్షన్ హాల్ నుండి సంతోష్‌నగర్‌కు రహదారి సౌకర్యం మెరుగవడంతో అక్కడి నుండి కూడా ఆర్టీసీ బస్సు సర్వీసుల సౌకర్యాన్ని కల్పించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. అవుటర్ మీదుగా బస్సు సర్వీసుల సంఖ్యను పెంచితే ప్రయాణికులకు సమయం, ఆర్టీసీకి ఆదాయ వనరులు పెరిగిపోతాయని పలువురులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి అవుటర్ మీదుగా బస్సు సర్వీసులు పెంచాలని కోరుతున్నారు.

## మల్లారెడ్డి కళాశాలలో ఐటీ దాడులు ?

### సోషల్ మీడియాలో ప్రచారం...

**మేడ్చల్, మార్చి 18, ప్రభాతవార్త :** మాజీ మంత్రి మల్లారెడ్డికి చెందిన ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీ దాడులు జరుగుతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు చెక్కర్లు కొట్టాయి. ఈ దాడుల్లో 10 మంది అధికారులు పాల్గొని తనిఖీ మేనేజ్ మెంట్ కోటాలో వసూలు చేసిన ఫీజులు, ఒక్కో సీటును ఎంతకు అమ్ముకున్నారనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, కీలక పత్రాలు, డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి.

# ఎన్కెపల్లి శివారులో వ్యక్తి దారుణ హత్య

### హత్యచేసి పరారైన దుండగులు

**పూడూరు, మార్చి 18, ప్రభాతవార్త :** గుర్తు తెలియని దుండగులు ఓవ్యక్తిని దారుణహత్య చేసిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌లో పరిగి డిఎస్పి కరుణసా గర్‌రెడ్డి, సిఐ శ్రీనివాస్‌తో కలిసి తెలిపిన వివరాల ప్రకారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ గ్రామానికి చెందిన హరిజన్ సంజీవ్(35)అనేవ్యక్తికి పరిగి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన అనితతో 14 సంవత్సరాలక్రితం వివాహం జరిగింది. వీరికి ఒకుమారుడు, ఒకుతూరు ఉన్నారు.అయితే ఆదివారం రాత్రి సుమారు 10గంటల ప్రాంతంలో మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామశివారు,వికారాబాద్ మండలం కొత్రెపల్లిగేట్ సమీపంలోని వెంచర్‌లో ఓవ్యక్తి హత్య జరిగిన సమాచారం తెలుసుకున్న చెన్‌గోముల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని హత్యకుగురైనవ్య క్తి మన్నెగూడ గ్రామానికి చెందిన సంజీవ్‌గా గుర్తించారు. హంతకులను గుర్తించేందుకు క్లూస్‌టీం,డాగ్‌స్క్వాడ్‌తో హత్యజరిగిన స్థలాన్ని పరిశీలించారు.కాగా హత్యకు గురైన సంజీవ్ ఆదివారం సాయంత్రం సుమారు 6గంటల ప్రాంతంలో మన్నెగూడ బస్‌స్టాండ్ ముందు ఓకారులో ఎక్కినట్లు స్థానికులద్వారా తెలిసికొని,ఆకారు సంజీవ్‌భార్య అనిత మేనమామ కొడుకు దోమ మండలం శివారెడ్డిపల్లికి చెందిన గోపాల్ అనేవ్యక్తిదిగా అను మానించి, గోపాల్‌కు ఫోన్‌చేయగా స్విచ్ఛ్‌ఆఫ్‌లో ఉందని,అతను పరారీలో ఉన్నందున పట్టుకునేందుకు ప్రత్యేక బృంధాలను ఏర్పాటు చేశామని,అతను పట్టుబడితేగాని హత్యకుగల కారణాలు వెలువడే అవకాశం ఉందన్నారు. హత్యకు గురైన సంజీవ్ తల్లి హరిజన్ పద్మమ్మ పిర్యాదుమేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి వివరించారు.


వివరాలు వెల్లడిస్తున్న పరిగి డిఎస్పి కరుణసాగర్‌రెడ్డి,సిఐ శ్రీనివాస్

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

### కొల్తూర్‌లో ఉద్రిక్తత నెలకొన్న వైనం

**శామీర్‌పేట, మార్చి 18, ప్రభాతవార్త** కొల్తూర్ గ్రామానికి చెందిన వ్యక్తి గుర్రాల స్వామి (35) మల్కచెరువులో మృతిచెందారు. మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ గ్రామానికి చెందిన ముగ్గురు గుర్రాల స్వామి (35), కొండ అశోక్, దొరవాని కృష్ణ ముగ్గురు కలిసి తుర్కపల్లి, లాల్‌గడిమలక్‌పేట్ గ్రామాల మద్య గల మల్కచెరువులో శనివారం చేపలు పట్టటానికి వెళ్లినట్లు స్థానికుల నుంచి సమాచారం. అయితే వారు అక్కడనే మద్యం సేవించినట్లు సమాచారం. కొండ అశోక్, దొరవారి కృష్ణలు ఇద్దరు ఇంటికి తిరిగి విచ్చేశారని, గుర్రాల స్వామి మాత్రం ఇంటికి తిరిగి రాలేదన్నారు. దీంతో చుట్టు పక్కల ప్రాంతాల అంతట వెతికినా ఆచూకి లభించలేదన్నారు. అయితే సోమవారం మల్కచెరువులో మృతదేహం నీటిపై తేలినట్లు స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారని అన్నారు. అనుమానస్పదంగ వ్యక్తి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృతదేహాన్ని కొండ అశోక్ ఇంటి ముందు వేసి ధర్నా చేసినట్లు సమాచారం. దీంతో కొల్తూర్ గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. బాధితుల, స్థానికుల వివరాలు సమాచారంతో విచారణకు దిరి ఆరా తీస్తున్నట్లు సమాచారం. జీనమ్వ్యాలీ పోలీసులు రంగంలోకి దిగారు. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## స్పీకర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నేత ముప్పిడి గోపాల్

కంటోన్మెంట్, మార్చి 18 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న రవికుమార్, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, హన్మంత్ రావ్, సాయికుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవి వార్షికోత్సవం



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 18, ప్రభాతవార్త: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి డివిజన్ సంగీత్‌నగర్‌లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవి ఆలయం 25వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వ రరావు, సత్యం శ్రీరంగం, తూము వేణు, శేరి సతీష్‌రెడ్డి, కొమ్మ సత్తయ్య, మేకల రమేస్, గోవింద్‌గౌడ్, డి.యాద గిరి, కృష్ణ రాజ్‌పుత్, కె.సురరేష్, కె.సత్యనారాయణ, కూకట్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, పుష్పారెడ్డి, రమాదేవి, జ్యోతి, అనిత, రజిత దిలీప్, భారతమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల్లో మాదిగలకు టికెట్లు కేటాయించాలి : ఇటుక శ్రీ కిషన్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నేత ఇటుక శ్రీ కిషన్ మాదిగ

కంటోన్మెంట్,మార్చి 18 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ప్రధాన పార్టీలు మాదిగలకు టికెట్ కేటాయించాలని కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం బోయిన్‌పల్లి డైమాండ్ పాయింట్ వద్ద విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల జనాభలో 60 శాతం మాదిగలు ఉన్నప్పటికి 50 సంవత్సరాల చరిత్రలో ఏనాడు మాదిగ సామాజిక వర్గానికి టికెట్లు ఇవ్వలేదని అవేదన వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నికల్లో ప్రతి రాజకీయ పార్టీలు మాదిగలకు టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు అజిత్ కళ్యాణ్, ఇటుక గోపి మాదిగ, రొట్లె సునీల్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, మురళీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కునారిల్లుతున్న స్త్రీల జీవితం

**కవయిత్రి, రచయిత్రి జూపాక సుభద్ర**



జూపాక సుభద్రతో శివారెడ్డి, చెన్నయ్య తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 18 ప్రభాతవార్త : సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా అట్టడుగున కునారిల్లుతున్న స్త్రీల జీవితాన్ని గురించి తాను చదివిన పుస్తకాల్లో ఎక్కడా లేకపోవడమే తనను కవయిత్రి, రచయిత్రిగా చేసిందని ప్రముఖ కవయిత్రి, రచయిత్రి జూపాక సుభద్ర అన్నారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పరిషత్తు నిర్వహిస్తున్న నేను నా రచనలు కార్యక్రమంలో సోమవారం ఆమె ప్రసంగిస్తూ తల్లిదండ్రులకు 11వ సంతానంగా చదువుకోవడానికి వీలులేని దుస్థితిని ఎదురొడ్డి బాల్యవివాహాన్ని తప్పించుకొని సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్లల్లో చేరి అడుగడుగునా ఎదురైన ఎన్నో అవాంతరాలను అధిగమించి అస్తిత్వవాద సాహిత్య అధ్యయనంతో ముందుకు నడిచానన్నారు.

## శారీరక మానసికోల్లాసానికి నృత్యం ఉపకరిస్తుంది

**మాజీ కేంద్రమంత్రి డా. ఎస్.వేణుగోపాలాచారి**



నృత్యనీరాజనం కావించి చిన్నారి కళాకారులతో వేణుగోపాలాచారి

నాంపల్లి, మార్చి 18 ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరిలో శారీరక, మానసిక ఉల్లాసానికి ఎదుగుదలకు నాట్యం ఎంతగానో ఉపకరిస్తుందన్న కేంద్ర మాజీమంత్రి డా. సముద్రాల వేణు గోపాలాచారి వారిలో నిగుఢీకృతంగా ఉండే ప్రతిభాపాటవాలను వెలికితీసి సానబట్టి ప్రోత్సహిస్తే వారు అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో దేవదేవుడికి సంగీత, నృత్యనీరాజనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వేణుగోపాలాచారి సభాధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, ఆత్మీయ అతిథులు పండిట్ అంజుబాబు, మహ్మద్ షరీఫ్, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి గొల్లకృష్ణ తదితరులతో కలిసి డా. పేరిందేవి నేతృత్వంలో నృత్యప్రదర్శనల్లో పాల్గొన్న 40మంది చిన్నారి కళాకారులను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు.

## సమస్యలపై వినతి



వినతి పత్రం అందుకుంటున్న డిసి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, మార్చి 18 ప్రభాతవార్త : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి వేదికగా ప్రజలు డిసి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాలు అందించారు. సాయిసూర్య, లోటస్ పాండ్, రాయల్ ఎన్‌క్లేవ్ కాలనీలకు చెందిన ప్రతినిధులు డిసిని కలిసిన వారిలో ఉన్నారు. పారిశుధ్యం సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. కార్మికులు తమ ప్రాంతాలులోకి రావడం లేదని తద్వారా ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. దోమలు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు సమస్యలు ఉన్నాయని చెప్పారు. సమస్యలు అన్నింటికి త్వరలోనే పరిష్కారం లభిస్తుందని డిసి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రమేష్ యాదవ్, సతీష్, శ్రీనివాస్ రావు, రాజు గౌడ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చెరువు, జొన్నబండ ఆక్రమణలను ఆపండి

అల్వాల్, మార్చి 18 ప్రభాతవార్త: అల్వాల్ కొత్త చెరువు, జొన్నబండ క్వారీ కబ్జాలను తక్షణం అరికట్టాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. పార్టీ సీనియర్ నేత చిట్టిబాబు నేతృత్వంలోని బృందం తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందించారు. 25 ఎకరాలు విస్తీర్ణం ఉండాల్సి చెరువు ఇప్పటికే అత్యధిక బాగం కబ్జాకు గురైందని వివరించారు. తాత్కాలిక నిర్మాణాలుతో మొదలై శాస్వత భవనాలు వసఉ్తన్నాయని తెలిపారు. చెరువు ఉనికి ప్రశ్నార్ధకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జొన్నబండ క్వారీది ఇదే పరిస్థితి అని పేర్కొన్నారు. క్వారీని మట్టితో నింపేస్తున్నారని పేర్కొన్నారు. తక్షణం రెవెన్యూ యంత్రాంగం స్పందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు చిట్టిబాబు, అశోక్ రెడ్డి ఇతర నేతలు పాల్గొన్నారు.

## నిరుపేదల పక్షాన అలుపెరుగని పోరాటయోధులు స్వర్గీయ వై. పెంచల్‌రెడ్డి

**మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ తంగ లక్ష్మారెడ్డి**



స్వర్గీయ వై. పెంచల్‌రెడ్డికి నివాళులు అర్పిస్తున్న కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ తంగ లక్ష్మారెడ్డి,బస్తీవాసులు

కుత్బుల్లాపూర్, మార్చి 18 ప్రభాతవార్త: నిరుపేదలకు నిలువనీడ నిచ్చేందుకు తన ప్రాణాలు ఫణంగా పెట్టిన స్వర్గీయ పెంచల్‌రెడ్డి చిరస్మరణీయులని కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ తంగ లక్ష్మారెడ్డి కొనియాడారు. స్వర్గీయ వై.పెంచల్ రెడ్డి27వ వర్ధంతిసభ చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో భారీ జనసందోహం మధ్య సోమవారం నిర్వహించారు . ఈసందర్బంగా కళాకారులు నిశానీ చెందర్ ఆధ్వర్యంలో స్వర్గీయ పెంచల్‌రెడ్డి మృతికి గుర్తుగా పాటలుపాడి ఆయన స్మృతులను గుర్తుచేశారు. కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ తంగ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాననిలిచి ఈరోజు వందలాది మందికి కొత గూడు కల్పించేదిశగా నిరంతరం పోరాడిన యోధుడు స్వర్గీయ పెంచల్‌రెడ్డి అన్నారు. స్వర్గీయ పెంచల్‌రెడ్డి కుమారుడు జనార్ధన్‌రెడ్డి, కుమార్తె రమాదేవిల ఆధ్వర్యంలో తండ్రి విగ్రహంవద్ద స్థానిక పెద్దఎత్తున నినాదాల మధ్య నివాళులు అర్పించారు.కార్యక్రమంలో భగత్‌సింగ్‌నగర్ సంక్షేమసంఘ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సత్యం, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు జెల్లా వెంకటేశ్, చంద్రానగర్ సంక్షేమ సంఘ నాయకులు దేగల కృష్ణమూర్తి, బస్తీ వ్యవస్థాపకులు సి.హెచ్.రమేష్, ఎ.రాజిరెడ్డి, బీసు వెంకటేశ్‌గౌడ్, ఇ.స్వామ్రాట్, జి. వరదరాజు, కె.శ్యామల, నాయకులు జితేందర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, హరికుమార్, సత్తిరెడ్డి, భూపాల్‌రావు పంతులు భగత్‌సింగ్‌నగర్ ప్రజలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని స్వర్గీయ పెంచల్‌రెడ్డి అమర్‌హై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

## మాకు న్యాయం చేయాలి

సైఫాబాద్, మార్చి 18 ప్రభాతవార్త: మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కోర్టులో ఆఫీస్ సబార్డినేట్ (అటెండర్) పోస్టులు దరఖాస్తు చేసుకుని ఎంతోకష్టపడి చదవి పరీక్షలలో అర్హత సాధించినప్పటికి తమకు ఉద్యోగాలు ఇవ్వలేదని బాధితులు అనురాధ, వనజ, మౌనిక, రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక న్యాయవ్యవస్థలో ఇంతగా అన్యాయం జరిగితే ఇక సామాన్య ప్రజలకు కోర్టులలో ఏం న్యాయం జరుగుతుందని వారు ప్రశ్నించారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమకు జరిగిన అన్యాయంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని వారు సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. మొత్తం 92 పోస్టులకు 81 మందిని అధికారులు ఎంపిక చేయడం జరిగిందని దీంతో తాము ఎంతో సంతోషపడ్డామని అన్ని వివరాలతో మల్కాజ్‌గిరి కోర్టుకు వెళ్ళామని ఇందులో 63 మందికి మాత్రమే అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చిన విధంగా వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేశారని వారన్నరు. మిగిలిన 18 మందికి ఉద్యోగాలు ఇవ్వలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

## బిఆర్‌ఎస్ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలి

**లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు**

సైఫాబాద్, మార్చి 18 ప్రభాతవార్త: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. తమ పార్టీ బిఆర్‌ఎస్‌కు మద్దతు ప్రకటించిన నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్‌ఎస్ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన పలు నియోజక వర్గాలకు ఇన్‌చార్జిలను నియమించి మాట్లాడారు.

## చిన్నారి కాలేయ మార్పిడికి ఆర్థిక సహాయం

హైదరాబాద్, మార్చి 18 ప్రభాతవార్త: చిన్నారి కాలేయ మార్పిడికి బిజెపి సీనియర్ నేత బి.పవన్‌రెడ్డి, హారణి దంపతులు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నల్గొండ జిల్లా, మిర్యాలగూడకు చెందిన భరత్‌కుమార్ నగరంలోని పద్మారావునగర్‌లో నివాసం ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. అతని ముదున్నరేళ్ల కుమార్తె బందారు సీతాన్విత కు కాలేయ వ్యాధికి గురికావడంతో ఆ చిన్నారికి కాలేయ మార్పిడి శస్త్రచికిత్స రెయిన్‌బో చిల్డ్రన్ ఆస్పత్రిలో నిర్వహించారు. ఈ కాలేయ మార్పిడి శస్త్రచికిత్సకు రూ.22 లక్షలు ఖర్చు కావడంతో సమాచారం తెలుసుకున్న పవన్‌రెడ్డి సోమవారం బర్కత్‌పురలోని తన కార్యాలయానికి చిన్నారి తండ్రి భరత్‌కుమార్‌ను పిలిపించుకొని లక్ష రూపాయల చెక్కు అందజేశారు. అంతే కాకుండా ఆ చిన్నారి పూర్తిగా కోలుకున్న తర్వాత పదవ తరగతి వరకు తానే ఉచితంగా చదివిస్తానని హామి ఇచ్చి గొప్ప మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారి తండ్రి భరత్‌కుమార్, పవన్‌కుమార్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.



కాలేయ మార్పిడికి చిన్నారి తండ్రికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బిజెపి నేత బి.పవన్‌రెడ్డి, ఆయన సతీమణి హారణి

కాగా, పవన్‌రెడ్డి దంపతులు కొన్ని నెలల క్రితమే సీనియర్ జర్నలిస్టు దత్తాత్రి మృతితో అనాథైన ఆయన కుమార్తె ఉన్నత చదువులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత దృక్పధాన్ని చాటారు.



చల్లా వంశీచంద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కన్జ్యూమర్ రైట్స్‌ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి

## గెలిపించేందుకు కృషి చేస్తా

యూసుఫ్‌గూడ, మార్చి 18, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో రోజురోజుకు దృఢత్వం పెరుగుతుందని కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా సోమవారం మహబూబ్‌నగర్ పార్లమెంటరీ అభ్యర్థి చెల్లా వంశీచంద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా జూబ్లీహిల్స్‌లోని కొడంగల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ వేనుముల తిరుపతి రెడ్డి నివాసంలో కలిసి అభినందించారు.రాబోయే రోజుల్లో వంశీచంద్ రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధించేందుకు తమ వంతు కృషిచేస్తామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిట్లపల్లి వెంకటామిరెడ్డి, అంగద్రాయచూర్ రామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ రన్నర్స్ వినూత్న కార్యక్రమం

**సినిమా, డాక్యుమెంటరీల ప్రదర్శన**

హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త: ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్ 2024 ప్రమోషన్‌లో భాగంగా హైదరాబాద్ రన్నర్స్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించింది. బంజారాహిల్స్‌లోని ప్రసాద్ లాబ్స్‌లో నిర్వహించిన ఈకార్యక్రమంలో 'లా అల్ట్రా: దిహై" అనే ప్రత్యేక సినిమా, డాక్యుమెంటరీ "మూవింగ్ మౌంటెన్స్"ను ప్రదర్శించారు. అల్ట్రార న్నింగ్‌లో ఉండే సవాళ్లు, విజయాల గురించి, పాల్గొనేవారికి అవగాహన కల్పించడానికి ఈకార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రేక్షకులతో పూర్తిగా నిండిన ఈప్రదర్శన అత్యధిక స్థాయి ఓర్పు ఎలా ఉంటుందో చూపించింది. కఠినమైన భూబాగాలు, వాతావరణాలను జయించడానికి అసవరమైన స్థితిస్థాపకత, సంకల్ప బలాలను ప్రదర్శించింది. ఈసందర్భంగా రేస్ డైరెక్టర్ డాక్టర్ రజత్ చౌహాన్, దర్శకుడు బాలరాజశేఖర్ తో కలిసి చర్చా కార్యక్రమం నిర్వహించారు.

## గాయపడిన వృద్ధురాలిని ఆస్పత్రికి తరలించిన లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు



బేగంపేట మార్చి 18ప్రభాతవార్త: తిరుమల గిరి టీచర్స్ కాలనీ సమీపంలో రోడ్డు పక్కనే నివాసం ఉంటున్న వృద్ధురాలు తీవ్రంగా గాయపడి ఇబ్బంది పడుతున్న దృశ్యాన్ని వాకింగ్ చేస్తున్న హైదరాబాద్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు బి.సురేష్ కుమార్ గమనించారు.ఈ విషయాన్ని వెంటనే హైదరాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ,సీనియర్ జడ్జి సిటీ సివిల్ కోర్టు జి.కళార్చన దృష్టికి తీసికెళ్లారు.ఆమె సూచన మేరకు వెంటనే 108కు సమాచారం ఇచ్చారు.ప్రాథమిక చికిత్స అనంతరం గాయపడిన వృద్ధురాలు లలిత (68)ను మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు.ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్‌కు హైదరాబాద్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అన్ని వేళల అండగా ఉంటుందన్నారు.కన్న తల్లి దండ్రులను వారి కుటుంబసభ్యులు ఎట్టి పరిస్థితిల్లో ఇబ్బందులకు గురిచేయవద్దని,రోడ్లపై వదిలి వేయవద్దని,వారిని గౌరవించాలని సూచించారు.సీనియర్ సిటిజన్స్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా హైదరాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదించాలని వారికి తగిన న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

## మూడేళ్ల చిన్నారిపై బాలుడి అత్యాచారం?

**బాలుడి అరెస్టు**

ఎల్.బి.నగర్, మార్చి 18 ప్రభాతవార్త: అభం శుభం తెలియని మూడేళ్ల చిన్నారిపై 13ఏళ్ల బాలుడు అత్యాచారం చేశాడు. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ కాలనీలో పక్కపక్క పోర్షన్లలో రెండు కుటుంబాలు అద్దెకు ఉంటున్నాయి. ఆదివారం సాయంత్రం ఓ కుటుంబానికి చెందిన 3సంవత్సరాల చిన్నారి దాబాపై ఆడుకుంటోంది. అదే సమయంలో మరో కుటుంబానికి చెందిన 13సంవత్సరాల బాలుడు వెళ్లి చిన్నారిపై అత్యాచారం చేశాడు. బాలికపై అత్యాచారం జరిగినట్లు సమాచారం తెలిసిన తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టడం జరిగిందని పోలీసులు తెలిపారు. చట్టప్రకారం మైనర్ అయిన దృశ్య కేసు వివరాలు బహిర్గతం చేయలేక పోతున్నామని, పూర్తి స్థాయిలో దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



ముషీరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దోమలగూడ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 16వ తేదీ రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండగా గణేష్ అనే వ్యక్తి 100కు కాల్ చేసి ఒక గుర్తు తెలియని వ్యక్తి ట్యాంక్‌బండ్‌పైనున్న గురజాడ అప్పారావు విగ్రహం వద్ద అపస్మారకస్థితిలో ఉన్నాడని సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న కానిస్టేబుల్ ఉదయ్‌కిరణ్ ట్యాంక్‌బండ్ పైనకి వెళ్లి చూడగా అనారోగ్య కారణంతో ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడిఉన్నాడు. వెంటనే స్పందించిన పోలీస్‌సిబ్బంది 108 అంబులెన్స్‌కు కాల్ చేయగా వారు వచ్చి ఆ వ్యక్తి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. చనిపోయిన వ్యక్తికి సుమారు 45 నుండి 50 సంవత్సరాల మధ్య వయసు ఉంటుందని, అక్కడ ఎవరూ కూడా అతని గురించి వివరాలు ఏమీ తెలపకపోవటంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి, మృతదేహాన్ని గాంధీ హాస్పటల్ మార్చురీలో భద్రపరిచామని తెలిపారు.

## జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

నార్సింగి, మార్చి 18 ప్రభాతవార్త : రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్, నార్సింగి, మణికొండ, శంషాబాద్ మున్సిపాలిటీలు, రాజేంద్రనగర్ సర్కిల్, శంషాబాద్ మండలాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఇంటికి వచ్చి శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సోమవారం నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్, సీనియర్ నాయకులు అశోక్ కుమార్, కిరణ్, రాము తదితరులు, అలాగే మాజీ సర్పంచ్‌లు అశోక్ కుమార్, గండయ్య ముదిరాజ్, సదానంద్, నాయకులు విష్ణు, శ్రీనివాస్, నర్సింగ్ ముదిరాజ్, ఇంద్రారెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో దశాబ్ద కాలం తరువాత పేదల పక్షపాతి అయిన కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిందని తెలిపారు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యంలో వలే పేదలకు న్యాయం చేసి తీరుతామన్నారు.

## ఆరు గ్యారెంటీలను అందించేందుకు కృషి

**నూతన అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సిహ్మారెడ్డికి**



రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చల్లా నర్సిహ్మారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్, మాజీ సర్పంచ్ గండయ్య

నార్సింగి, మార్చి 18 ప్రభాతవార్త : రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చల్లా నర్సిహామ్రెడ్డికి సోమవారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్(కృష్ణ), ఖానాపూర్ మాజీ సర్పంచ్ గండయ్య ముదిరాజ్‌లు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సిహ్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను అర్హులందరికి అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేసి, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రణాళిక బద్ధంగా పని చేస్తామన్నారు. పార్టీలోని కొత్త, పాత నాయకులందరిని కలుపుకొని ముందుకెళ్తామన్నారు. నాకు ఈ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం కిషన్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆదినుంచి పెద్దపీత వేస్తుంది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చిన అనేక సంస్కరణల ఫలితంగానే నేడు దేశం ఇంత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

## మురకొండ సందీప్‌చౌదరికి బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు



కోమిటిరెడ్డి వెంకటరెడ్డి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న సందీప్ చౌదరి

జీడిమెట్ల, మార్చి 18, ప్రభాతవార్త : విజేత సూపర్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురకొండ సందీప్ చౌదరి హెచ్ఎంటివి 2023, బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డును సోమవారం కోమిటిరెడ్డి, వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు చేతులమీదుగా అందుకున్నారు. సందీప్ చౌదరి మాట్లాడుతూ మానాన్న జగన్మోహన్‌రావు అడుగుజాడల్లో నడుచుకుంటున్నా మన్నారు. 1999 చందానగర్‌లో తొలి అడుగు విజేత నేడు 25 సంవత్సరాల విజయోత్సవంలో 109 శాఖలు, విజేత పేరులో ఉన్న అర్థం ఎంతో గొప్పది. కష్టమర్లే దేవుళ్ళు అనే సూక్తిని నిత్యం జపిస్తూ 1999లో సూపర్ మార్కెట్ వ్యాపారంలోకి ఒక అడుగు వేసామన్నారు. మా కష్టాన్ని నిజం చేస్తూ నేడు 109 బ్రాంచీలతో విజేత సూపర్ మార్కెట్ ఒక బ్రాండుగా నిలిచి, రజతోత్సవాలు జరుపుకుంటుందన్నారు. ఈ సందర్భంగా కస్టమర్స్‌కు, డిస్ట్రిబ్యూటర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కావాలనే మాసంస్థపై బురద జల్లె యత్నం

**లక్ష్మీశ్రీనివాసకన్‌స్ట్రక్షన్స్ నిర్వాహకురాలు విజయలక్ష్మీ**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మీ

దుండిగల్, మార్చి 18 ప్రభాతవార్త: కొందరు వ్యక్తులు పనుగట్టుకొని మాసంస్థపై బురద జల్లె యత్నం చేస్తున్నారని లక్ష్మీశ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ సంస్థ నిర్వాహకురాలు విజయలక్ష్మీ పేర్కొన్నారు. మల్లంపేట పరిధిలోని వారి సంస్థకు చెందిన జివిఎల్‌సెక్రెబ్‌లోని పార్కు స్థలం విషయంలో నెలకొన్న వివాదంపై సోమవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ మల్లంపేటలోని సర్వేనంబర్ 170/3,170/4,170/5లో మొత్తంగా 15ఎకరాలు కొనుగోలు చేశామన్నారు. 170/3లో పంచాయితీ అనుమతులతో ఒక్కో నిర్మాణం చేపట్టామన్నారు. కొనుగోలుదారులకు ఎప్పుడు గేటెడ్ కమ్యూనిటీ అని పేర్కొనలేదు. కొనుగోలు సమయంలో మేము తెలిపినట్లుగా స్విమ్మింగ్‌పూల్, పార్కుకు స్థలం కేటాయించడంతో పాటు క్లబ్ హౌస్ సైతం నిర్మాణంలో ఉంది. అయితే కమర్షియల్ ప్లాట్ ఉన్న 1200గజాల స్థలం(ప్రస్తుతం వివాదంలో ఉన్నది) మేము సౌభాగ్య, ఝాన్సి, రాఘవేందర్‌లో గతంలోనే విక్రయించాము. సదరు స్థలాన్ని మేము ఎక్కడా పార్కుగా ప్రస్తావించలేదు..చూపట్టలేదు. అది పార్కు స్థలం అనేది నిరాధరణం. కౌన్సిలర్ భర్త ఆంజనేయులు మమ్మల్ని డబ్బులు డిమాండ్ చేయడంతో మేము కాదనే సరికి మాసంస్థ పేరును చెడగొట్టేందుకు యత్నిస్తున్నారు. మేము ఎటువంటి పార్కు స్థలం విక్రయించలేదు. మొదటి నుండి మేము కమర్షియల్ స్పేస్ కోసం పెట్టుకున్న ప్లాట్‌ను మాత్రమే విక్రయించడం జరిగింది.

## ఫిలింనగర్‌లో ఈతకు వెళ్లి యువకుడు మృతి

హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త: సరదాగా ఈతకు కోసం వెళ్లిన ఇద్దరు యువకుల్లో ఒకరు మృతి చెందిన ఘనట ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ..పవన్ రాజ్ అనే యువకుడు ఆదివారం సాయంత్రం తన స్నేహితుడితో కలిసి ఫిల్మ్ నగర్ పరిధిలోని హాకీందర్గా వద్ద ఉన్న చెరువులోకి ఈతకు వెళ్లారు. ఇద్దరు యువకుడు ఈత కొట్టడానికి చెరువులో దూకారు. ఈక్రమంలో పవన్‌రాజ్ కనిపించకుండా పోయాడు. మరొక యువకుడు చెరువు నుంచి బయటపడి పవన్‌రాజ్ కనిపించడం లేదని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘనట స్థలానికి చెరుకున్న పోలీసులు ఎన్‌డిఆర్ఎఫ్ బృందానికి సమాచారం ఇచ్చారు. వెంటనే చెరువు వద్దకు చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పవన్‌కోసం గాలించాయి. ఈమేరకు సోమవారం మధ్నాహ్న సమయంలో పవన్‌రాజ్ చెరువులో శవమై తేలాడు. దీంతో యువకుడి కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. తమ కుమారుడిని ఎవరూ కాపాడలేకపోయారని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈఘనటపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



10వ తరగతి పరీక్షలు రాసేందుకు వెళ్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్‌దిబెస్ట్ చెబుతున్న ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు

## సేవలకు కేరాఫ్ అడ్రస్ తాండ్ర బ్రదర్స్

### గురుస్వామి కుటుంబానికి రూ.50 వేల విరాళం

**నందిగామ, మార్చి 18 ప్రభాతవార్త** మానవసేవ ఎంచుకుని పరిమళించిన మానవత్వంతో సమాజ సేవలో పాలపంచుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలిచారు తాండ్ర బ్రదర్స్. నందిగామ మండల కేంద్రానికి చెందిన తాండ్ర రామకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి సోదరులు పరిమళించిన మానవత్వంతో ఇటీవల మృతి చెందిన గురుస్వామి సతీష్‌న్ నాయర్ గురుస్వామి కుటుంబ సభ్యులకు రూ.50 వేల విరాళం అందజేశారు. హైస్కూల్‌లో దాహార్తితో అలమట్టిస్తున్న విద్యార్థులకు సొంత ఖర్చులు వెచ్చించి ఫిల్టర్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన మంచినీటిని అందించారు. గ్రామంలో ఆధ్యాత్మిక చింతన అందరికీ కలగాలని పవిత్ర ఆశయంతో తమ తండ్రి తాండ్ర శ్యామ్‌సుందర్‌రెడ్డి జ్ఞాపకార్థం సాయిబాబా ఆలయాన్ని నిర్మించారు. సమాజసేవలో ముందుకు సాగుతున్న తాండ్ర బ్రదర్స్‌ను గ్రామస్తులు ప్రశంసలజల్లు కురిపించారు.

## నేటినుంచి శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**పరిగి, మార్చి 18 ప్రభాతవార్త** పరిగి పట్టణం కేంద్ర లో శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి 37వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 19 నుంచి 21 వరకు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహక అధికారి శ్రీనివాస్ తెలిపారు. పరిగి లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయం ఎమ్మెల్యే రామోహన్‌రెడ్డి సహకారంతో ఈ సారి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు. 19న ఉదయం 8 గంటల నుంచి మహాగణపతి పూజ విశ్వక్సేనపూజ పుణ్యాహచనం స్వామి వారికి అభిషేకం ధ్వజారోహణం పంచగవ్యపాశణం గోవుపూజ మృత్యుగ్రహణం అకుర్పాణం దీక్షాధారణం ఋత్విగ్వరణం అగ్నిప్రతిష్ఠ ఆవాహిత భగేతద్గీతా హవీనం హోమం మండప ఆరాధనలు పూజలు హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద గోష్టి ఉదయం 10గంటలకు సుదర్శన యాగం సాయంత్రం 4గంటలకు హోమాలు పూజలు 20న ప్రాత కాల పూజలు హోమాలు ఉదయం 8గంటలకు లక్షతులసీ అర్చనలు 9.30 గంటలకు శ్రీఛండీహోమం, 4గంటలకు అమ్మవారికి సామూహిక కుంకుమార్చానలు సాయంత్రం 5.30గంటలకు ఎదుర్కోలు, 21న తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా చంద్రశేఖర్



నందిగామ నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్‌కు నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

**నందిగామ, మార్చి 18 ప్రభాతవార్త** నందిగామ మండల నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా జే చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా నియమించారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షుడు రామచద్రయ్య సెక్రటరీగా రాజకుమార్ మేనేజింగ్ కమిటీ సభ్యులుగా రాములు రమేష్ మిట్టు మల్లేష్‌లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వాంతత్ర అనంతరం ఎన్నో ఏళ్లుగా కులవృత్తిపై జీవనం గడుపుతున్న నాయీ బ్రాహ్మణులను ఏ ప్రభుత్వం గుర్తించలేదన్నారు. కాంగ్రెస్ సర్కాల్లో సీఎం రేవంత్‌రెడ్డి నాయీ బ్రాహ్మణులకు ఆర్థిక సాయం సామాజిక రాజకీయ వృత్తి రంగాలలో ప్రత్యేక గుర్తింపు ఇచ్చారని ఆనందం వ్యక్తం చేశారు.

## సజావుగా పదోతరగతి పరీక్షలు



పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

**ధారూర్, మార్చి 18 ప్రభాతవార్త** పది పరీక్షలు తొలిరోజు సోమవారం సజావుగా సాగాయి. విద్యార్థులు సైతం ఎటువంటి ఒత్తిడి లేకుండా నిర్ణీత సమయానికి గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. మండలంలోని రెండు పరీక్ష కేంద్రాలలో మొత్తం 313 మందికి గాను 311 మంది పరీలకు హాజరు కాగా ఇద్దరు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

## ఎల్లకొండలో కన్నుల పండువగా శివపార్వతుల కల్యాణం



శివపార్వతుల కల్యాణం దృశ్యం.. పాల్గొన్న భక్తులు

**నవాబుపేట, మార్చి 18 ప్రభాతవార్త** మండల పరిధిలోని ఎల్లకొండలో సోమవారం నిర్వహించిన ఆదిదంపతులు పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కల్యాణాన్ని తిలకించారు. ముఖ్యంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిని చాటుకున్నారు. ఆలయ ధర్మకర్త మండలి పట్లోళ్ల భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య పార్వతి పరమేశ్వరుల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. వివాహ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్‌రెడ్డి ఎల్లకొండ దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీశైలం స్వామి శివకుమార్‌శాస్త్రి చంద్రమౌళి స్వామి ప్రవీణ్ కుమార్ అర్చకులు సంతోష్‌స్వామి పూర్ణచందర్ స్వామి శివ ప్రసాద్ మణికంఠ స్వామి శశిస్వామి ఆనందం స్వామి సంతోష్‌స్వామి జగదీష్‌స్వామి చంద్రస్వామి మహేష్‌స్వామి సిద్దు స్వామి శివప్రసాద్ స్వామి వార్డుసభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దుకాణంలో అక్రమ మద్యం స్వాధీనం

**ఘట్‌కేసర్, మార్చి 18, ప్రభాతవార్త:** కిరాణ దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా స్వాధీనం చేసుకొని యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో కిరాణ దుకాణం నిర్వహిస్తున్న కొంపల్లి వెంకటేశ్ (56) మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో ఘట్‌కేసర్ పోలీసులు తనిఖీ చేశారు. వైన్స్‌లో కొనుగోలు చేసిన ఐఎంఎఫ్ మద్యం సీసాలను పది రుపాయల లాభంతో మందు బాబులకు అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దుకాణంలో 20 క్వార్టర్ ఆఫీసర్ చాయిస్ 180 ఎంఎల్ సీసాలు, రూ.3,960లు నగదును పోలీసులు స్వాధీనం చేసుకొని ఎక్సైజ్ చట్టం ప్రకారం వెంకటేశ్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ సైదులు తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త

## సహకార సంఘాల బ్యాంకులను బలోపేతం చేయండి

### డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్త

**ఆమనగల్లు, మార్చి18, ప్రభాతవార్త:** రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా నిర్వహిస్తున్న సహకార సంఘాల బ్యాంకులను మరింత బలోపేతం చేసి అన్నదాతలకు అండగా నిలపాలని మహబూబ్‌నగర్ డీసీసీబీ డైరెక్టర్, ఉమ్మడి ఆమనగల్లు పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త అన్నారు. డీసీసీబీ బ్యాంకుల ద్వారా రైతులకు వివిధ సేవలందుతున్నాయని, బ్యాంకుల సేవలను మెరుగుగా తీర్చిదిద్దుతే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. నాబార్డు ప్రధాన కార్యాలయంలో సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ పాలకవర్గం సమా వేశం జరిగింది. సమావేశంలో నాబార్డు అధికారులు జనరల్ మేనేజర్ సీజీఎం సుశీలచింతల, ప్రభోతి సామెల్, డీజీఎం ఆర్బీఐ పీటీ ఊషలు పాల్గొనగా, అధికారుల దృష్టికి పలు విషయాలను గంప వెంకటేశ్‌గుప్త తీసుకువచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సహకార బ్యాంకుల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. పెరిగిన భూముల ధరలకనుగుణంగా రైతులకు ఇచ్చే రుణ పరిమి తిని పెంచాలని కోరారు. ధీర్ఘకాలిక రుణాలు లక్షన్నర నుండి పది ఎకరాలు ఉన్న రైతులకు, ఓవరాల్ రుణాలు 40లక్షల నుండి కోటి రూపాయల వరకు ఇవ్వాలని కోరారు. అలాగే ఎడ్యుకేషన్ రుణాలు డీసీసీబీ ద్వారా 25లక్షలు అందుతు న్నాయని, వీటిని 60లక్షలకు పెంచాలని విన్నవించారు. అలాగే నాబార్డు నుండి రైతులకు వచ్చే సబ్సీడీలను త్వరతగతిన రిలీజ్ చేసి బ్యాంకుల అందజేయాలని కోరినట్లు గంప వెంకటేశ్‌గుప్త తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ పాలకవర్గం వైస్ చైర్మన్ వెంకటయ్య, డెరెక్టర్లు సీఈఓ తెలకపల్లి లక్ష్మినారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, మంజులారెడ్డి, రంగారెడ్డి, వంశీరెడ్డి, భూపాల్‌రావు తదితరులు ఉన్నారు.

## మల్‌రెడ్డి రామ్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



మల్ రెడ్డి రామ్ రెడ్డిని సన్మానిస్తున్న శ్యామ్

**యాచారం మార్చి18, ప్రభాతవార్త :** తెలంగాణ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మల్ రెడ్డి రామ్ రెడ్డి నియమితులైన సందర్భంగా మాజీ డిసిసి మెంబర్ దండు హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, ఇబ్రహీం పట్నం నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు శ్యామ్‌సుందర్ ,కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కిషోర్, కుక్కుడాల శేఖర్ రెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలియ జేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్యామ్‌మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారిందరికీ సముచిత న్యాయం జరుగు తుందని పేర్కొన్నారు.

## గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు



గ్రామంలో సిసి రోడ్డు వేసిన దృశ్యం

**యాచారం మార్చి18, ప్రభాతవార్త :** యాచారం మండలంలో అన్ని గ్రామాలలో సిసి రోడ్లకు కేంద్ర ప్రభుత్వ నిధులు ఎంజిఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా రూ.4కోట్ల 58 లక్షలు మంజూరు చేయడంతో ప్రభుత్వానికి పగడాల శ్రీశైలం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగాయని యాచారం మండలంలోని అన్ని గ్రామాలకు 2023-24 సంవత్సరం ఎంజిఎన్‌ఆర్‌జిఇఎస్ నిధుల ద్వారా సిసి రోడ్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. తక్కళ్లపల్లి గ్రామానికి ఎంజిఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా 10లక్షలతో ఇటివల సిసి రోడ్డు పనులు చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు సక్రమంగా జరిగే విధంగా పని చేసి మండలానికి అత్యధిక నిధులు వచ్చే విధంగా కృషి చేసిన యాచారం ఎంపిపి కొప్పు సుకన్య భాషకు ప్రత్యేక దన్యావాదాలు అన్ని తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్



కాంగ్రెస్ పార్టీ కండుగా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 18, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ గ్రామ మాజి సర్పంచ్ శివమౌళితో పాటు గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ సినియర్ నాయకులు సాయిలుయాదవ్ తదితరులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చూసి ఆయా పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటి పార్టీ అని అందరికి గుర్తింపు ఉంటుందని పెర్కోన్నారు. గ్రామాల్లోని కార్యకర్తలు అందురు ఐఖ్యంగా ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పాడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, అంజనేయులు, రాంచంద్రయ్య, అంజయ్య, వెంకటయ్య, ఇబ్రహిం, యూసుఫ్, ఖాజ, యాదయ్య, రమేష్, మురళి, నర్సింహులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతువేదికలో రైతునేస్తం ప్రత్యక్ష ప్రసారం: ఏఓ

**బొంరాస్‌పేట్, మార్చి18, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం వీడియో కాన్ఫరేన్స్ విధానం ద్వార రైతులకు రైతునేస్తం ప్రత్యక్ష ప్రసారంను నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి తిప్పేస్వామి తెలిపారు. రైతువేదిక నుండి రైతులతో వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు నేరుగా మాట్లాడే కార్యక్రమం నేడు 19వ తేది ఉదయం 10గంటల నుండి 11గంటల 30నిమిషల వరకు రైతులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని రైతులు పంటలసాగులో రైతులకు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు సాగు పద్దతులను గూర్చి చర్చించడం జరుగుతుందని అన్నారు. వరిలో ప్రస్తుతం పాటించవలసిన మెళకువలు బి శ్రీనివాస్ శాస్త్రవేత్త ప్లాంట్ బ్రీడింగ్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల, ఆయిల్‌పామ్ సాగు డా,,రాజశేఖర్ డీన్ ఆఫ్ హర్టికల్చర్ శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యన విశ్వవిద్యాలయం, వేసవిలో కూరగాయల సస్యరక్షణ మందుల వాడకం కె కవిత ప్రధాన శాస్త్రవేత్త కీటక శాస్త్రం అఖిల భారత సస్యరక్షణ మందుల అవశేషల పరిశోధన విభాగం రాజేంద్రనగర్‌చే వీడియో కాన్ఫరేన్స్ ప్రత్యేక్ష ప్రసారం ఉంటుందని రైతులు ఈ సమావేశంకు అధికసంఖ్యలో పాల్గొని వివిధ పంటలకు సంబంధించిన సాగుపద్దతులను తెలుసుకోవాలని ఏఓ తెలియజేశారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్కను కలిసిన పోచారం మున్సిపల్ నాయకుడు



**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 18, ప్రభాత వార్త:** డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను పోచారం మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్ సోమవారం కలిసి శాలువాకప్పి సత్కరించారు. పోచారం మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేసినట్లు కాంగ్రెస్ నాయకుడు తెలిపారు.



నిరసన తెలుపుతున్న దృశ్యం

## ఎంపీవోపై దాడిని నిరసిస్తూ నల్లా బ్యాడ్జీలతో నిరసన

**కొత్తూర్, మార్చి 18, ప్రభాతవార్త :** ఈనెల 15న నాగర్‌కర్నూల్ జిల్లాలోని కోడేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీవోల మధ్య వర్క్ ఆర్డర్ విషయంలో తలెత్తిన వివాదంలో ఎంపీవోపై మహిళా ఎంపీపీ దాడి చేయడంపై నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం కొత్తూర్ మండల పరిషత్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పంచాయతీరాజ్ సర్వీస్ అసోసియేషన్, పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.సురేందర్, పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి వాటర్ ట్యాంక్ అందజేత



వాటర్ ట్యాంక్ అందజేస్తున్న దాత

**కొత్తూర్, మార్చి 18, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలిక పరిధిలోని ఎస్సీ కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రంలో కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్ సొంత ఖర్చులతో వాటర్ టా ్యంకును ఏర్పాటు చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....అంగన్‌వాడీ కేంద్రంలో ఈ వేసవి కాలం ఎండల తీవ్రతతో నీటి కొరత నెలకొందని, తన దృష్టిని రావడంతో వెంటనే మానవతా దృక్పథంలో స్పందించి సొంత ఖర్చులతో విద్యార్థులకు సింటెక్స్ వాటర్ ట్యాంకును అందజేశానన్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మాధవిగోపాల్‌గౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, ఎరుకలి విష్ణుమూర్తి తదితరులు ఉన్నారు.

## కొత్తూర్ మండల బీజేపీ అధ్యక్షులుగా మంగలి రమేష్



నియామక పత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు

**కొత్తూర్, మార్చి 18, ప్రభాతవార్త :** బీజేపీ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షులుగా మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన మంగలి రమేష్ నియమితులయ్యారు. బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి నియామక పత్రం అందజేశారు. అనంతరం మంగలి రమేష్ మాట్లాడుతూ....తనపై నమ్మకంతో పార్టీ మండల అధ్యక్షులుగా నియామించడంతో తనపై బాధ్యత మరింతగా పెరిగిందని, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తానన్నారు. బీజేపీ మండల అధ్యక్షులుగా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్, పార్లమెంట్ కో-కన్వీనర్ అమ్దాపురం నర్సింహ్మాగౌడ్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

## సదాసిదాగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

**కొందుర్గు, మార్చి 18, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో ఎన్నికల కోడు అమలులో ఉన్నందున ఎలాంటి చర్చలు జరుగకుండానే మండల సర్వసభ్య సమావేశం ముగిసింది. బుధవారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో ఎంపీపీ పోతురాజు జంగయ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, జడ్పీటీసీ రాగమ్మ, ఎంపీడీఓ ఆంజనేయులు, తహసీల్దార్ రమేష్‌కుమార్, ఎంపీఓ లాలయ్య, ఎంపీటీసీలు రాంరెడ్డి, ఇస్తారమ్మ, మంజులగౌడ్‌తో పాటు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులన, పంచాయతీ కార్యదర్శులతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ, లోక్‌సభలకు సంబంధించిన ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి తీర్మాణాలు ప్రవేశపెట్టలేమని ఎంపీడీఓ వివరించారు. దాంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ జంగయ్య ప్రకటించారు. దాంతో ఎంపీటీసీ సభ్యులు అధికారులు వెళ్లిపోయారు.

## ఎంపీ అభ్యర్ధి వంశీచందర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



వంశీచందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

**కొడంగల్, మార్చి 18ప్రభాతవార్త** మహబుబ్‌నగర్ ఎంపీ స్దానానికి కాంగ్రేస్ తరపున పోటీ చేస్తున్న వంశీచందర్‌రెడ్డిని కొడంగల్ కాంగ్రేస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి స్వగృహం హైద్రాబాద్‌లో కన్స్యూమర్ రైట్స్ ప్రోటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి, కొడంగల్ మం డలంలోని చిట్లపల్లి తాజామాజీ సర ్పంచ్ వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోడల రాంరెడ్డిలు సీడబ్ల్యుసీ సభ్యులు పాలమూరు కాంగ్రేస్ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పాలమూరు ఎంపీగా వంశీచందర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు.

## శామీర్‌పేటలో ఘనంగా శ్రీమల్లిఖార్జునస్వామి జాతర

**శామీర్‌పేట, మార్చి 18, ప్రభాతవార్త**

శామీర్‌పేటలో శ్రీమల్లిఖార్జునస్వామి (మల్లన్న) జాతర ఘనంగ జరిగింది. సోమవారం శామీర్‌పేటలోని శ్రీమల్లిఖార్జునస్వామి జాతరలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. పెద్ద గొల్ల యాదవసంఘం వారి ఆధ్వర్యంలో జాతర ఘనంగ జరిగింది. శ్రీస్వామి వారి కల్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఆ తరువాత అగ్నిగుండాలు, బోనాలు, ఒడిబియ్యం సమర్పించే కార్యక్రమాలు జరిగాయి. మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కూడ విచ్చేసి శ్రీమల్లిఖార్జునస్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆ తరువాత మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. అదే విధంగ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



రామానుజాపూర్ బాలాజీ దేవాలయం కళ్యాణోత్సవంలో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి దంపతులు

## కళ్యాణోత్సవంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి దంపతులు

**శంషాబాద్, మార్చి 18 ప్రభాతవార్త**

శంషాబాద్ మండలంలోని రామానుజాపూర్ మండలంలోని రామానుజాపూర్ గ్రామంలో వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గత మూడు రోజులుగా జరుగుతున్న పూజా కార్యక్రమాల అనంతరం సోమవారం స్వామివారి కల్యాణమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. బిజెపి చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండావిశ్వేశ్వర్‌రెడ్డి ఆయన సతీమణి సంగీతారెడ్డి కళ్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హోమంలో వారు పాల్గొన్నారు. వేద పండితులచే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్య క్రమంలో రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మైలార్ దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్‌రాజ్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ మాజీ సర్పంచ్ కొప్పాల నరసమ్మ బిజెపి నాయకులు విజయభాస్కర్‌రెడ్డి మహేష్ నేత ప్రకాష్ ప్రవీణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## గాన్సీమియా గూడ ఎల్లమ్మ దేవాలయం హుండీ లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**శంషాబాద్, మార్చి 18 ప్రభాతవార్త** శంషాబాద్ మండలంలోని గాన్సీమియా గూడ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ హుండీని సోమవారం లెక్కించారు. రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ మధుబాబు ఆలయ కార్యనిర్వాహణ అధికారి వెంకన్న మాజీ చైర్మన్ గుర్గిళ్ల రామనాథ ముదిరాజ్ రికార్డు అసిస్టెంట్ మహిపాల్ యాదవ్ సమక్షంలో హుండీని లెక్కించారు. హుండీలో నగదును లెక్కించగా 86180 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ప్రధాన అర్చకులు పగుడాల శ్రీశైలం ఆలయ అర్చకులు ఎం మల్లిఖార్జున కమిటీ మాజీ సభ్యులు జిల్లా అరున్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షుడిగా రోళ్ల రఘు రాములుగౌడ్

**కేశంపేట, మార్చి 18 ప్రభాతవార్త** కేశంపేట మండల అధ్యక్షుడిగా రొల్లు రఘు రాములుగౌడ్ ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి తనపై నమ్మకంతో కేశంపేట మండల బిజెపి అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు వారికి ప్రతే ్యక కృతజ్ఞతలు తెలిపారు. నా బాధ్యతలను పూర్తిస్థాయిలో నెరవేర్చి పార్టీ ఎదుగుదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గిరిజనాభివృద్ధి సంస్థచైర్మన్‌గా బెల్లయ్య నాయక్



హర్షం వ్యక్తం చేస్తున్న నాయకుల దృశ్యం

**నందిగామ, మార్చి 18 ప్రభాతవార్త** రాష్ట్ర గిరిజనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన రాష్ట్రకాంగ్రెస్ ఆదివాసి విభాగం అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ నియమితులు కావడం పట్ల నందిగామ మండలంలోని పలువురు గిరిజన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బెల్లయ్య నాయక్‌ను రాష్ట్ర గిరిజనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించడం అభినందనీయమని నందిగామ మండలం చాకలిదాని గుట్ట తండా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ తాటిగడ్డ గిరిజన నాయకుడు జటావత్‌లక్ష్మన్ నాయక్ మేకగూడ గిరిజన నాయకుడు సూక్యానాయక్ మాజీ వార్డు సభ్యుడు జటావత్ శ్రీనునాయక్‌లు అన్నారు.

## ఎన్‌ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శిగా ఫరీద్

**ఆమనగల్లు, మార్చి18, ప్రభాతవార్త:** ఎన్‌ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శిగా ఎండి ఫరీద్ నియమితులయ్యారు. కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు విష్ణువర్దన్ ఫరీద్‌కు నియామకపు పత్రం అందజేశారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన ఫరీద్ ప్రస్తుతం మండల అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. ఈయన సేవలను గుర్తించి జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పించారు. ఈసందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాకు కట్టబెట్టిన పదవికి తగిన న్యాయం చేస్తానని, విద్యార్థుల సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. తన ఎంపికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు విష్ణువర్దన్‌రెడ్డితోపాటు తన ఎదుగుదలకు వెన్నంటి ప్రోత్సహిస్తున్న సీడబ్ల్యూసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, స్థానిక నాయకులకు ఫరీద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

### 53 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 18, ప్రభాత వార్త:** పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బెల్టుషాపు నిర్వహిస్తున్న ఇంటిపై పోలీసులు దాడి చేసి 53 మద్యం బాటిళ్లు పట్టుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోచారం ఐటీ కారిడార్ పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ శివకృష్ణ విశ్వసనీయ సమాచారం మేరకు పోచారంలోని ఓ ఇంటిలో పి.బాస్కర్ గౌడ్ (36) మద్యం నిల్వఉంచి అక్రమంగా విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఇంటిపై పోలీసులు దాడి చేసి మద్యం బాటిళ్లతో పాటు నిందితుడు బాస్కర్ గౌడ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుండి ఓసీ 180 ఎంఎల్. బాటిళ్లు 15, దక్కన్ బ్లూ స్కై 180 ఎంఎల్. బాటిళ్లు 38 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

## అక్రమ వెంచర్‌పై కలెక్టర్, అధికారులకు ఫిర్యాదు

### -యాజమానులను బెదిరిస్తున్నారని ఆవేదన

**ఘట్‌కేసర్, మార్చి 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ అనుబంధ గ్రామం సాదత్‌ఆలీగూడలో అనుమతి లేకుండా వెంచర్ చేసి ప్లాట్లు కబ్జా చేస్తున్నారని బాధితులు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్, డీపీఓ, ఘట్‌కేసర్ ఎంపీడీఓ, గ్రామ ప్రతే ్యకాధికారులకు ఫిర్యాదు చేశారు. సాదత్‌ఆలీగూడలోని సర్వేనంబర్ 715 లో గతంలో చేసిన లేఔట్‌లో తమ ప్లాట్లు ఉండగా కొందరు ఆక్రమించి తిరిగి అక్రమంగా ఏలాంటి అనుమతి లేకుండా వెంచర్ చేస్తున్నారని తెలిపారు. తమ స్థలాలు ఎందుకు కబ్జా చేస్తున్నారని ప్రశ్నిస్తే చంపుతాం అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, గతంలో కూడా ప్లాట్లు ఆక్రమించారని అడిగితే తమపై దాడి చేయగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విచారణ జరిపి అక్రమార్కులపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని బాధితులు బింగి మల్లేశ్‌గౌడ్, బింగి సురేశ్‌గౌడ్, బింగి గవాస్కర్, బింగి జ్ఞానేశ్వర్, బింగి శ్రీనివాస్‌లు ఫిర్యాదులో పేర్కొన్నారు.


చెక్‌పోస్టును పరిశీలిస్తున్న తహశీల్దార్

## అంతరాష్ట్ర పోలీసు చెక్‌పోస్టును పరిశీలించిన తహశీల్దార్

**కొడంగల్,మార్చి 18ప్రభాతవార్త** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని కస్తూర్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర పోలీసు చెక్‌పోస్టును తహశీల్దార్ విజయ్‌కుమార్,సీఐ శ్రీధర్‌రెడ్డిలు పరిశీలించారు.పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో కస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును సోమవారం వారు పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్‌పోస్టులో ఏర్పాటు చేసిన రిజిస్ట్రర్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.చెక్‌పోస్టు మీదుగా వెళ్ళే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిబ్బందికి సూచించారు.అనంతరం వారు మాట్లాడుతు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా అక్రమంగా డబ్బు,మద్యం తరలింపునకు అడ్డుకట్ట వేసేందుకు చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## వివిధ పార్టీల కార్యకర్తలు బిజెపిలో చేరిక


పార్టీలో చేరినవారితో ఈటల రాజేందర్, సుదర్శన్ తదితరులు

**బోడుప్పల్, మార్చి 18 ప్రభాతవార్త :** తుప్పత్ ఆనంద్ ఆధ్వర్యంలో గోనె శ్రీనివాస్ అధ్యక్షతన 14, 15 డివిజన్ల నుండి 100 మంది కార్యకర్తలు వివిధ పార్టీల నుంచి భారతీయ జనతా పార్టీలో చేరారు. 15 డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు నూకల సాయి నరేందర్, కొంతమంది యువకులతో కలిసి ఈటెల రాజేందర్, ఏనుగు సుదర్శన్ సమక్షంలో బిజెపిలో చేరారు. చేరిన వారిలో మహిళలు నందీశ్వరి, కళ్యాణి, పురుషోత్తం సత్యనారాయణ, ప్రవీణ్, ప్రేమ్, అజయ్, పవన్ యాదవ్, ఆదిత్య, బాబు, సురేందర్, విజయ్, వెంకటేష్, శేఖర్ యాదవ్, గోపికృష్ణ, కృష్ణ యాదవ్, జ్ఞానేశ్వర్, చందు, నవీన్ రెడ్డి, సురేష్, కృష్ణ యాదవ్, రామకృష్ణ, సతీష్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీరామేశ్వర వీరాంజనేయ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు


విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న దృశ్యం

**కడ్తాల్,మార్చి 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలో ప్రకృతి రమణీయ కొండల మధ్య వెలసిన శ్రీ రామేశ్వర వీరాంజనేయ క్షేత్రంలో కౌన్సిలర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు కోర్పోలు లీలా లక్ష్మారెడ్డి దంపతుల సహకారంతో, నూతనంగా నిర్మాణం గావించుకున్న ఆలయంలో సోమవారం ఉదయం లీలా లక్ష్మారెడ్డి దంపతులు, ఆలయ అర్చకులు గణపతిపూజ, వాస్తుపూజ, వాస్తుహోమం, దీపారాధన, పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ ఛైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, టిపిసిసి కార్యదర్శి సూదిని రాంరెడ్డి, పిరమిడ్ ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవిందర్ ప్రొ॥ కాశిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ విద్యా సంచాలకులు మనవద్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, మాజీసర్పంచ్ పోతుగంటి శంకర్, నాయకులు యాదరిగిరిరెడ్డి, హన్మనాయక్, వేణుగోపాల్ శ్రీకాంత్‌రెడ్డి, అనిల్ యాదవ్, రాజుగౌడ్, రామకృష్ణ ఆలయ అర్చకులు గ్రామ భజన బృందం గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న క్యామ రాజేష్

**కడ్తాల్,మార్చి 18 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికైన రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి, నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని రేవంత్ మిత్రమండలి సభ్యులు క్యామ రాజేష్ ముఖ్యమంత్రిని కోరారు.

## సొంత గూటికి చేరిన ఎంపీటీ శ్రీశైలం


కాంగ్రెస్‌లో చేరుతున్న ఎంపీటీసీ 2 శ్రీశైలం

**షాద్‌నగర్, మార్చి 18, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ ఎంపీటీసీ శ్రీశైలం బీఆర్ఎస్ పార్టీ నుంచి సోమవారం తిరిగి కాంగ్రెస్ పార్టీఅయిన సొంత గూటికి చేరుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో మొగిలిగిద్ద గ్రామానికి చెందిన ఎంపీటీసీ 2 శ్రీశైలం పార్టీ కండువా కప్పుకోని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొంత గూటికి చేరుకోవడం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీశైలం, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అధికారం శాశ్వతం కాదు : మాజీ ఉపసర్పంచ్

**బషీరాబాద్, మార్చి 18 ప్రభాతవార్త** రాజకీయాలు శాశ్వతం కాదని కొత్లాపూర్ బి మాజీ ఉపసర్పంచ్ నర్సింహారెడ్డి విలేఖరులతో పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరారు. రాజకీయ నేతలు వారి స్వలాభం కోసం పార్టీలు మారుతారని గ్రామస్థాయిలో చిన్న చిన్న నాయకులు పట్టంపులకు పోయి నేతల గెలుపునకు గ్రామాల్లో నాయకులు పార్టీలపేరుతో దూషించుకోవడం దాడులకు పాల్పడడం వంటివి చేయరాదని కోరారు.


(ఎ)పరీక్ష కేంద్రం దగ్గర రూమ్ నంబర్లను చూస్తున్న విద్యార్థులు


పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న ఎంపిడిఓ సరిత, ఎపిఇఓ మనోహర్ సిబ్బంది


పరీక్ష కేంద్రం వద్దకు వెళ్తున్న విద్యార్థినులు


పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

# మొదటి రోజు పది పరీక్షలు ప్రశాంతం

**కేశంపేట, మార్చి 18 ప్రభాతవార్త** కేశంపేట మం డలంలో పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలం లో మొత్త మూడు సెంటర్లను నిర్వహించారు. అందు కుగాను 581 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావ లసి ఉండగా ఇద్దరు విద్యార్థులు మాత్రం గైర్హాజర య్యారు. కేశంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 213 మంది విద్యార్థులకు గాను 212 మంద విద్యార్థులు హాజరైనారు. కేశంపేట వశిష్ట విద్యాలయంలో 178 మందికి గాను అందరు హాజరైయ్యారు. కొత్తపేటలో 190 మంది విద్యార్థులకుగాను 189 మంది విద్యార్థులు ఉండగా అందులో ఇద్దరు మాత్రమే గైర్హాజరు అయ్యారని కేశంపేట ఎంఈవో మనోహర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలను కేశంపేట తహసీల్దార్ ఆజాం అలీ పరిశీలించారు. సిబ్బంది విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

### షాబాద్‌లో..

**షాబాద్, మార్చి 18, ప్రభాతవార్త :** మొదటి రోజు షాబాద్ మండలంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు తెలిపారు. సోమవారం మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 723మంది విద్యార్థులకు గాను 722మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఒక విద్యార్థి హాజరు కాలేదు. మండలంలోని తాళ్లపల్లి,షాబాద్ బాలుర, బాలికల, హోలీస్పిరిట్ ఉన్నత పాఠశాలలో నాలుగు సెంటర్‌లలో విద్యార్థులు పరీక్షలు రాశారు.

### కొడంగల్‌లో..

**కొడంగల్,మార్చి 18ప్రభాతవార్త** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా కొడంగల్ మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. సోమవారం మొదటి రోజు పరీక్షలు ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సజావుగా కొనసాగాయి.పరీక్షా కేంద్రాల సమీపంలో పోలీసులు 144 సెక్షన్ అంక్షలు విధించడంతో ప్రశాంతంగా కొనసాగాయి.పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.కాగా మొదటి రోజు 907 మంది విద్యార్దులకు గాను 902 మంది విద్యార్దులు హాజరుకాగా 5గురు విద్యార్దులు గైర్హాజరైనట్లు ఎంఈఓ రాంరెడ్డి తెలిపారు.అలాగే బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో 517 మంది విద్యార్దులకు గాను 516 మంది హాజరుకాగా ఒక విద్యార్ధి పరీక్షకు గైర్హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు.

### బొంరాస్‌పేట్‌లో..

బొంరాస్‌పేట్,మార్చి18,ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని పదవ తరగతి రెండు పరీక్ష కేంద్రాలలో సోమవారం మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి. మొదటి పరీక్ష కేంద్రంలో మొత్తం 247మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావడం ఒక్క విద్యార్థి హాజరుకాలేదు.రెండవ పరీక్ష కేంద్రంలో 270 మంది విద్యార్థులకుగాను మొత్తం విద్యార్థులు హాజరుకావడం జరిగింది.మొత్తం 517 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావడం జరిగింది.హకీంపేట్,దుద్యాల్,కేజీబివి చెట్టుపల్లితాండ, బోట్లోనితాండ ఆశ్రమ పాఠశాల, రేగడిమైలారం, చౌదర్‌పల్లి పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరుకావడం జరిగింది. మొదటి రోజు పరీక్ష సమయానికి చేరుకునేందుకు సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులుఇబ్బందులు పడ్డారు.సమయా నికి ఆర్‌టీసీ బస్సులు లేకపోవడంతో ఆటోలు,బోలేరో, ద్విచక్రవాహనాలపై ఎండలో కుటుంబసభ్యుల సహయం తో పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.దూరప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థుల సౌకర్యం కోసం పరీక్షలు ము గిసే వరకు ఆర్‌టీసీ బస్సులను నడపాలని విద్యా ర్థులు,తల్లిదండ్రులు కోరుతున్నారు.

### పూడూరులో..

పూడూరు, మార్చి 18, ప్రభాతవార్త : పూడూరు మండలంలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి తెలుగు పరీక్షా ప్రశాంతంగా జరిగింది.మండలం పరిధిలోని వివిధ గ్రామాల జిల్లా పరిపత్తు ఉన్నత పాఠశాలలనుండి 653మంది విద్యార్థులు పవద తరగతి పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా,ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. పూడూరు పరీక్షా కేంద్రంలో 240మంది,మన్నెగూడ పరీక్షా కేంద్రంలో 211మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యా రు.చెన్‌గోముల్ పరీక్షాకేంద్రంలో 190మంది విద్యార్థులకు, 188మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.

### కందుకూరులో..

**కందుకూరు, మార్చి 18, ప్రభాతవార్త:** కందుకూరు మండలంలో 2024 విద్యాసంవత్సరం 10 వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంబమైనాయి. మండల పరిది లో నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో 789 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. సోమవారం జరిగిన పరీక్షకు 788 మంది విద్యార్థులు హాజరుకాగా ఒక విద్యార్థి గైరాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వారిగా నోబుల్ ఉన్నతపాఠశాల పరీక్షా కేంద్రంలో 270 మంది విద్యార్థులకు గాను 270 మంది హాజరైనారు. జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల (బాలురు) 118 మంది విద్యార్థులకు గాను 117 హాజరుకాగా ఒక్కరు గైరాజరైనారు. నేదునూరు అదర్శపాఠశాల సెంటర్ ఎ లో 216 మంది విద్యార్థులకు 216 మంది హాజరైనారు. అదర్శపాఠశాల బి కేంద్రంలో 185 మంది విద్యార్థులకు గాను 185 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. సోమవారం ప్రారంభమైన పరీక్షా కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరిత మండల విద్యాధికారి మనో హర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయా పరీక్షా కేంద్రల ఇన్‌చార్జిలతో మాట్లాడుతు పరీక్షా కేంద్రా లలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పిం చాలన్నారు. మాడల్‌స్కూల్ ప్రిస్సిపాల్ శ్రీదర్, రవికుమార్ తదితరులు పాల్గోన్నారు.


మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటీలో మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

## మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటీలో విద్యార్థుల ఆందోళన

### మద్దతు పలికిన మైనంపల్లి

**మేడ్చల్, మార్చి 18, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటిలో డిటైన్‌కుగురైన విద్యార్థులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ ముందు కళాశాల చైర్మన్, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు కళాశాలకు చేరుకుని విద్యార్థులకు మద్దతుగా నిలిచి, కళాశాల వైస్ చాన్సలర్‌తో మాట్లాడారు. విద్యార్థులకు అన్యాయం జరిగిదే ఊరుకునేది లేదని, మల్లారెడ్డి గతంలో తన పదవులను అడ్డు పెట్టుకుని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించాడు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నదని, గతంలో మాదిరిగా బిఆర్ఎస్ పాలనకాదని, విద్యార్థులను అర్ధాంతరంగా డిటైన్ (ఫేయిల్) చేస్తే ఊరుకోబోమన్నారు. మల్లారెడ్డి యూనివర్శిటీ క్యాంపస్‌లో ప్రభుత్వ భూములు కబ్జా చేశారని, దానిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పోలీసులకు ఆయన తెలిపారు. ఆయన చేసిన కబ్జాను విడిచిపెట్టి అమాయక విద్యార్థులపై లాటీ చార్జ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

### సోమరం గ్రామంలో మల్లన్న జాతర

**మేడ్చల్, మార్చి 18. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో సోమవారం మల్లికార్జున స్వామి జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి కళ్యాణం,అగ్నిగుండాలు, ఒగ్గు కథలు నిర్వహించి, సాయంత్రం మహిళలు భోనాల ఊరేగింపు నిర్వహించి స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, ఎంపిటిసి కుమార్ యాదవ్, యాదవ సంఘంసభ్యులు పాల్గొన్నారు.

### అక్రమంగా డీజిల్‌ను తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ : ఎస్ఐ

పెద్దేముల్, మార్చి 18, ప్రభాతవార్త: ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా డీజిల్‌ను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి నిందితునిపై కేసునమోదు చేసిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన పి.రవిందర్ తన వాహనం నెంబర్ టిఎస్ 07యుఏ1023( ట్రాక్టర్)లో 15 బ్యారెల్లలో 2000 లీటర్ల డిజిల్ కర్ణాటక రాష్ట్రం కుంచారం నుంచి తరలిస్తుండగా వికారాబాద్ పౌరసరపరాల డిప్యూటి తహసిల్దార్ ఆశిష్ పిర్యాదు మేరకు పెద్దేముల్ శివారులో పట్టుకొని సీజ్‌చేసి అందుకు కారకుడైన నిందితుడిపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

### లోకసభ ఎన్నికల దృష్ట్యా పటిష్టమైన నిఘా : ఎస్‌పి




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 18, ప్రభాతవార్త:** జిల్లాలో లోకసభ ఎన్నికల దృష్ట్యా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు,అందులో భాగంగానే జిల్లాకు ఇతర రాష్ట్రాలతో సరిహద్దు కలిగిన ప్రాంతాలలో ఇంటర్ స్టేట్ బార్డర్ చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్‌పి కోటిరెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి కోటిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో చంద్రకల్, కస్తూర్‌పల్లి, మైల్‌వార్, ఇందర్‌చెడ్, నవాండ్గి, కొత్లాపూర్, బోపునారంప్రాంతాలలో 7 చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అన్ని చెక్‌పోస్టులలో నిరంతరం వాహనాల తనిఖీలు సీసీ టీవిల అధ్వర్యంలోచేయడం జరుగుతుందని అన్నారు. రూ.50 వేల కన్న ఎక్కువగ ఉంటే దానికి సంబంధించిన రసీదులు కలిగియుండాలని లేనిచో డబ్బులు సీజ్ చేసిసంబందిత అధికారులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. గిఫ్ట్ వస్తువులు, పరికరాలు, బంగారం, వెండి తదితర వస్తువులు తరలించేసమయంలో కచ్చితంగా వాటికి సంబందించిన రసీదులు తమ వెంట పెట్టుకొవాలని లోకసభ ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయమైన సంఘటనలుజరుగకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా తనిఖీలు మొదలగు కార్యాక్రమాలు చేయడంజరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజలు దృష్టి సారించిపోలీసు అధికారులకు సహకరించాలని ఎస్‌పి తెలిపారు.

## ఎన్నికల ప్రచార సభలకు. సమావేశాలకు అనుమతులు తప్పనిసరి : కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 18, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచార సభలకు, సమావేశాలు, ఇతర కార్యక్రమాల కోసం ముందస్తుగానె దరఖాస్తుచేసుకొని అనమతులు పోందాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ సి,నారాయన్‌రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ చాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల షెడ్యుల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలప్రవర్తన నియామవళి అమలులోకి వచ్చిందని అన్నారు. సమావేశాలు, సభలు నిర్వహించెందుకు కనీసం 48 గంటల ముందు సువిద పోర్టల్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్ల వినియోగం చుకోవడానికి వీలులేదని అన్నారు. ఆలయాలు, మసీదులు, చర్చీలు, ప్రార్థన స్థలాలలో పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిర్వహిం చరాదనిఅన్నారు. ఎన్నికల ప్రవర్తన నియామవళిపై పిర్యాదులను 1950 టోల్ ప్రీ నెంబర్ ద్వారా సి.విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని సూచించారు.ఎన్నికల నియామవళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన రేట్ ప్రకారం ఎన్నికల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లింగ్యానాయక్, జడ్‌పి సీఈఓ సుధీర్, ఆర్‌డిఓ వంశీ చంద్ర, ఎన్నికలవిభాగం సుపరింటెండెంట్ శ్రీనవాస్, వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణ బీజేపీతోనే సాధ్యం

### చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**చేవెళ్ల, మార్చి 18 ప్రభాతవార్త :** సనాతన ధర్మ పరిరక్షణ బీజేపీతోనే సాధ్యమని మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని కౌకుంట్ల గ్రామ శివారులో గల ఈశ్వరుని బాయి దగ్గర ఉన్న సహజ బ్రహ్మ సూత్ర శివాలయ నూతన ఆలయ నిర్మాణ, ప్రాణ ప్రతిష్టకార్యక్రమానికి చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,బీజేపీ చేవెళ్ల ఇంచార్జి కెఎస్.రత్నంలు పాల్గొని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇలాంటి వందల సంవత్సరాల పురాతన దేవాలయాలను కాపాడుకోవాలని సూచించారు. సనాతన ధర్మ పరిరక్షణ బీజేపీతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ నరేంద్రమోడీని మూడవసారి ప్రధాన మంత్రిగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌకుంట్ల బీజేపీ అధ్యక్షులు సారా శివకుమార్,ఆలయ ధర్మ లక్ష్మారెడ్డి, కరణ్ జీ.ఋషికేష్‌గౌడ్, నాందేవ్, మాధవ్,యాదగిరి, సత్యనారాయణ, కౌకుంట్ల గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలవద్ద పోలీసుల బందోబస్తు



**బషీరాబాద్, మార్చి 18 ప్రభాతవార్త** పదవ తరగతి పరీక్ష కేంద్రాలవద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బషీరాబాద్ ఎస్ఐ రమేష్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి ప్రారంభమై పదోతరగతి పరీక్షలకు 501 మంది విద్యార్థులు హాజరుకాగా 07 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు బషీరాబాద్ మండల విద్యాధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. పదోతరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా మూడు కేంద్రాలలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు.

## బార్డర్ చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా



**బషీరాబాద్, మార్చి 18 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కౌడ్ ఆదివారం అమలులోకి వచ్చింది. ఈ సం దర్భంగా బషీరాబాద్ మండలం సరిహద్దు పోలీసుల నిఘా పెట్టారు. మండల పరిధిలోని నవాండ్గి మైల్వార్ చెక్‌పోస్టుల వద్ద కేంద్రబలగాలతో కలిసి బషీరాబాద్ ఎస్ఐ రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 వేల రూపాయలకన్నా ఎక్కువ డబ్బులు తీసుకెళ్లరాదని అన్నారు తప్పని పరిస్థితుల్లో ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకెళ్లాల్సి వస్తే దానికి సంబంధించిన ఆధారాలు చూపిం చాలని అన్నారు. లేని యెడల డబ్బులు సీజ్ చేస్తామని పేర్కొన్నారు.

## మహనీయుల జీవితచరిత్రను యువత తెలుసుకోవాలి

### -అంబేద్కర్, కాన్షీరాంలకు నివాళులు

**ఘట్‌కేసర్, మార్చి 18, ప్రభాతవార్త:** ప్రపంచంలో అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ దేశప్రజలకు అందించారని కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 153వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఘణాపూర్ మాజీ వార్డుసభ్యులు నానావత్ సురేశ్‌నాయక్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సురేశ్‌నాయక్ మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, అసమానతల నిర్మూలనకు అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని ఆయన కొనియాడారు. ఈకార్య క్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు ప్రధానకా ర్యదర్శి ఇరిటం శ్రీనివాస్, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి ఊటుకూరి అశోక్‌గౌడ్, నాయకులు మేకల నర్సింగ్‌రావు, గుర్జకుంట నర్సింహ్మ, నారాయణ, రాము లునాయక్, లోకేష్, శ్రావణ్, ఆనంద్, విష్ణు, భరత్‌కుమార్, సచిన్, సాయిచరణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## గర్బిణులు పోషకాహారం తీసుకోవాలి

**మాడ్గుల,మార్చి18,ప్రభాతవార్త:**గర్బిణులు పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడి కార్యకర్త పులికంటి గీత అన్నారు.సోమవారం మండలంలోని కాశగూడెంలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషణపక్షం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్బిణులు, బాలింతలు పోషకాహారం భుజించాలని అన్నారు.పోషకాహారాలను రంగవల్ల రూపంలో ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,గర్బిణులు,బాలింతలు గ్రామస్థులు పాల్గొన్నారు.

### మాడ్గుల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సునీల్

**మాడ్గుల,మార్చి18,ప్రభాతవార్త:**మాడ్గుల మండల నూతన తహసీల్దార్ సోమవారం సునీల్ బాధ్యతలును స్వీకరించారు.మాడ్గుల తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన నిరంజన్‌రావు హైదరాబాద్ రేరాకు బదిలిపై వెళ్లారు. కందుకూరు ఆర్డీఓ కార్యాలయంలో ఏఓగా విధులు నిర్వహిస్తున్న సునీల్ మాడ్గుల తహసీల్దార్ గా బదిలిపై మాడ్గులకు వచ్చారు. దీంతో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ రాజశేకర్‌రెడ్డి,సిబ్బంది స్వాగతం పలికి పరచయాలు చేసుకున్నారు.

### విద్యార్థి దశలో పదవ తరగతి పరీక్షలు కీలకం

#### జడ్పీటిసి దశరథ్ నాయక్

**కడ్తాల్,మార్చి 18 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధి బాలికల హాస్టల్‌కు సంబంధించిన పదవ తరగతి విద్యార్థినిలకు ఫైనల్ ఎగ్జామ్స్ సందర్భంగా అందరికి హాస్టల్ ప్రిన్సిపాల్ అనితతో కలిసి పెన్నులు పంపిణీ చేసిన కడ్తాల్ మండల జడ్పీటిసి దశరథ్‌నాయక్ పదవ తరగతి అనేది చదువుకునే విద్యార్థి దశలో తొలిమెట్టు అని ఈ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి మండలానికి గ్రామాలకు మంచి పేరు తేవాలని విద్యార్థినులకు ఆల్ ద బెస్ట్ చెప్పి పరీక్షలకు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్యనాయక్, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు, జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మున్నూరు కాపు సంఘం నాయకులు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

**షాద్‌నగర్, మార్చి 18, (ప్రభాతవార్త) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మున్నూరు కాపు వారికి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు గాను ఆ సంఘం షాద్‌నగర్ నాయకులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిశారు. ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి మున్నూరు కాపు అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... మీ సంఘం అభివృద్ధి కోసం నా వంతు సహయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని, వీలైనంత త్వరగా సంఘ భవనం నిర్మాణము చేపట్టేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం షాద్‌నగర్ తాలూకా అధ్యక్షుడు మేడిగ పెంటయ్య, గౌరవ అధ్యక్షుడు మంచిరేవుల సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శి గండు నారాయణ, కోశాధికారి మల్చలం మురళీ, చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీశైలం, రాజగోపాల్, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.